ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప 16
శనివారం 13 జూన్ 2015



# గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇగ్నో స్టడీ సెంటర్

కడప, ఎర్రముక్కపల్లె: కడప నగర శివారులోని గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలను ఇందిరాగాంధి నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో) స్టడీ సెంటర్‌గా గుర్తించినట్లు ఇగ్నో విజయవాడ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బి.రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇగ్నో స్టడీ సెంటర్‌గా ఎన్నుకోబడిన గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో జూలై 2015కు గాను బ్యాచిలర్ ఆఫ్ ప్రిపరేటరి ప్రోగ్రామ్ (బీపీపీ), బీకాం, సర్టిఫికెట్ ఆఫ్ ఫౌండేషన్ ఇంగ్లీష్ (సీఎఫ్ఈ), సర్టిఫికెట్ ఇన్ బిజినెస్ స్కిల్స్ (సీబీఎస్), సర్టిఫికెట్ ఇన్ కమ్యూనికేషన్ అండ్ ఐటీ స్కిల్స్ (సీసీఐటీఎస్‌కే) అనే ప్రోగ్రామ్ లేదా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను కోరుతున్నారు. దరఖాస్తు పత్రాలను 13న శనివారం నుంచి గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో పొందవచ్చునన్నారు. 30వ తేదీలోగా రూ. 300 రుసుముతో దరఖాస్తులు సమర్పించాలని గ్లోబల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ గుంటూరు తెలియపరచారు.

జిల్లా లో ఏకైక, మొట్టమొదటి ఇగ్నో స్టడీ సెంటర్‌గా గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్నికైనందుకు కళాశాల కరస్పాండెంట్ వెన్నపూస రామిరెడ్డి, చీఫ్ అడ్వైజర్స్ కొమ్మా సోమశేఖర్‌రెడ్డి, కొమ్మా జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్ గౌతమ్, డీన్.నాగిరెడ్డి, డిఓఎ.రామసుబ్బమ్మ. కో-ఆర్డినేటర్ (ఇగ్నో, జీసీఈటీ) నాగరాజు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. స్టడీ సెంటర్ గురించి ఇతర వివరాలకు 9030934577ను సంప్రదించవలెను. లేదా www.glbc.acinలో కూడా వివరాలను పొందవచ్చును.

Interested applicants to contact the following for further details.

**T.Nagaraju,**

Assistant Professor ,MBA Dept & **Coordinator IGNOU Study Centre, GCET, Kadapa**

Mobile No : **9030934577**

Mail-id : coordinator.ignou.glbc@gmail.com/rajmba.glbc@gmail.com